# డాక్టర్ బు

"యస్, అర్ డాక్టర్ మనోహర్ సర్" టి. టి. ఇ. అడిగాడు. 'యస్ ప్లీజ్' అన్నాను. (కాని మనసులో కాదు బాబోయ్ అని అరిచా, నేను ఉత్త మనోహర్‌నే) 'థాంక్ యూ' అని ముందుకు వెళ్ళిపోయాడు.

ఇంతకూ కథేమిటంటే నేను అంతకుముందు హైదరాబాదు నుంచి బెంగుళూరుకు రిజర్వు చేసుకొన్నాను. కాని నా ఫ్రెండొకడు, రిజర్వేషన్ ఫామ్‌లో నా పేరు వ్రాస్తున్నపుడు డాక్టర్ అని ముందు చేర్చాడు. చేర్చుతూ 'స్టయిల్ లేవోయ్, అంతా మన మంచికే, ఎవడో దద్దమ్మ నిన్ను ఒక డాక్టరేట్ డిగ్రీ హోల్డర్ అనుకొని కాకా పట్టవచ్చు, భోజనం వగయిరా ఖర్చులన్నీ ప్రయాణంలో మిగలవచ్చు రా నాన్నా' అన్నాడు. వాడి అయిడియా ఏడ్చినట్లుందనుకున్నాను కాని డాక్టర్ అన్న పదాన్ని మాత్రం కొట్టివేయలేదు.

సరేనని ముందు నా బెర్త్‌లో హోల్డాల్ వేశాను. హోల్డాల్‌లో వున్న రెండు పుస్తకాలను సీట్ మీదకు విసిరి హోల్డాల్ సరిగా పరుస్తున్నాను. అంతవరకు ఒక పెద్ద మనిషి నా వేపు అదేపనిగా చూస్తున్నాడు.

ఆ పెద్దమనిషి నన్ను అడిగి 'సైంటిఫిక్ అమెరికన్' అన్న పత్రికను తీసుకొని అటు ఇటు తిప్పుతూ, అండర్‌లయిన్ చేయబడ్డ వాక్యాలను చదివాడు. చదువుతూనే అకస్మాత్తుగా తలెత్తి,

'డాక్టర్‌గారూ తమ రెక్కడికి వెళుతున్నారో తెలుసుకోవచ్చా' అన్నాడు.

మొదట కొంచెం (కొంచె



రెండవ బహుమతి [రు. 25]

ఎ. మోహన్ మనోహర్

బి. ఇ. (ఫోర్తు) మెకానికల్ ఇంజనీరింగ్ కాలేజీ, అనంతపురం.

మేమిటి చాలా) నివ్వెర పోయినా తరువాత అడిగింది నన్నేనని "బెంగుళూరు వెళ్తున్నాము" అన్నాను.

కొంచెం సేపు అలా ఇలా చూసి "తమరేం చేస్తున్నారండి" మరొక ప్రశ్న.

ఇక సరే నిండా మునిగినవాడికి చలేమిటి అని 'ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌లో రిసెర్చ్ చేస్తున్నాము, ఇంతకు మునుపే ఒక డాక్టరేట్ తీసుకొన్నానండి' అన్నాను.

తరువాత తనను తాను ఇంట్రుడ్యూస్ చేసుకొన్నాడు. అంతకు ముందే మూడేళ్ళముందు ఇంజనీరింగ్ పాసయ్యాడట. ఇప్పుడు? ఇంజనీరింగ్ కాలేజిలో పని చేస్తున్నాడట.

"సరే రిసెర్చ్‌లో మీ సబ్జెక్ట్ ఏమిటి"

"టర్బో ప్రోపల్షన్" [అంతా కోత]

ఆ తరువాత నన్ను నేనే మరచి దేశంలో ఉన్న ఇంజనీర్లందరు ఒక్కొక్క రిసెర్చ్ చేస్తే దేశం బాగుపడిపోతుందని, ఇంకేమేమో గ్యాను దంచేశాను. దీని కంతటికీ ఆధారం అంతకుముందు రోజు ఏదో ఇంగ్లీషు పేపర్లో చదివిన వ్యాసం.

"సర్. మీరేమో చాలా యంగ్‌గా కనపడుతున్నారు. కాని మీ వయసు చాలా వుండాలే."

గతుక్కుమన్నాను కాని తడబడకుండా "అదేమిటండీ నా వయస్సు 29 ఏళ్ళు. ఇద్దరు పిల్లలుకూడాను." (నా వయస్సు 21 ఏళ్ళే.)

అలా చాల విషయాలు మాట్లాడుకొన్నాం. నిద్రపోయాము.

మరుసటి రోజు, మరువురాని రోజు.

ఉదయం పదకొండు గంటలు కావస్తోంది. అనంతపురం దగ్గర పడుతున్నట్టుంది.

అతను "అన్నట్టు సర్ నేను ఇక నాలుగురోజుల్లో ఇక్కడి ఇంజనీరింగ్ కాలేజీలో లెక్చరర్‌గా జాయినింగ్ రిపోర్టివ్వాలి. ఐవ అవి చూసుకోవటానికి చాల కష్టమేమోనని ముందుగా వస్తున్నాను..." ఇంకేమేమో అన్నట్టున్నాడు.

"నా గుండెల్లో రాయిపడింది. నేను చదువుతున్నది అనంతపూర్‌లో ఇంజనీరింగు కాలేజీలో ఫోర్త్‌ఇయర్.

□□□